TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

# ADAAB CYBERABAD

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

ఎడిటర్ : బిల్లాల్‌పూర్‌సారా శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 20 | సోమవారం, 03 ఆగస్టు, 2026 | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 20 | 03-08-2026 (MONDAY) | PAGES: 4 | RS : 5/-

## ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అనడమే

# కాంగ్రెస్ విధానమా



**హైదరాబాద్, ఆగస్టు 2 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఆదివారం) లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ఇంజినీర్లను 'క్రిమినల్ వేస్ట్' అన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కామెంట్స్‌పై ఈ లేఖ రాసినట్లు చెప్పుకొచ్చారు. ఒకవైపు భారతదేశ ఇంజినీర్లు ప్రపంచ కంపెనీలను నడుపుతుంటే, అంతరిక్షంలోకి రాకెట్లను పంపుతుంటే.. అలాంటి వారిని 'క్రిమినల్ వేస్ట్' అని రేవంత్‌రెడ్డి అనడం తగదని అన్నారు. దేశ ప్రగతికి పాటుపడుతూ లక్షల మందికి ఉద్యోగ ఉపాధిని అందిస్తున్న ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అని ఎలా అంటారని ప్రశ్నించారు. సీఎం చేసిన కామెంట్స్‌పైన స్పందించాల్సిన నైతిక, రాజకీయ బాధ్యత రాహుల్ గాంధీపై ఉందని చెప్పుకొచ్చారు.రాహుల్ గాంధీ ఈ అంశంలో మౌనంగా ఉండటమంటే రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను సమర్థించినట్లేనని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రేవంత్‌రెడ్డితో వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. యువత రేపటి భారతదేశ నిర్మాతలు అనే విషయాన్ని రాహుల్ గాంధీ గుర్తుంచుకోవాలని అన్నారు. యువతతో పెట్టుకుంటే ఏమైందో రాహుల్ గాంధీ నానమ్మకి, ఇందిరమ్మ ఎమర్జెన్సీ సమయంలో, యుపీఏ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలుసునని ప్రస్తావించారు. యువత తలుచుకుంటే ఆ పార్టీ మెడలు ఎలా వంచుతారో రాహుల్ గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ యువత ఓట్లు అడిగి వారిని మభ్యపెట్టిన రాహుల్ గాంధీకి తన నైతిక బాధ్యతను గుర్తు చేయడానికే ఈ లేఖ రాస్తున్నానని స్పష్టం చేశారు.రేవంత్‌రెడ్డి చేసిన కామెంట్స్‌పైన స్పందించాల్సిన నైతిక, రాజకీయ బాధ్యత రాహుల్ గాంధీపై ఉందని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, నైతికత, యువతకు దక్కాల్సిన గౌరవం వంటి అంశాలపైన మాట్లాడే అర్హత కోల్పోయారని విమర్శించారు. యువత గురించి రాహుల్ గాంధీ చెప్పే ఊకదంపుడు ప్రసంగాలకు భిన్నంగా రేవంత్‌రెడ్డి విద్యార్థులను, ఇంజినీర్లను, టీచర్లను క్రిమినల్ వేస్ట్ అంటున్నారని ప్రస్తావించారు.దేశ ప్రగతికి పాటుపడుతున్న ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అనడమే కాంగ్రెస్ పార్టీ విధానమా? అని ప్రశ్నించారు. తెలంగాణ యువత కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తున్న అడ్డమైన వ్యాఖ్యలను గమనిస్తోందని అన్నారు.

## నామినేటెడ్ పోస్టులకు

# రంగం సిద్ధం



**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ శ్రేణులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఎట్టకేలకు అధికారికంగా వేగం పుంజుకుంది. గాంధీభవన్‌లో శనివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి సుదీర్ఘంగా సమావేశమై నామినేటెడ్ పోస్టుల భర్తీకి సంబంధించిన మార్గదర్శకాలు, విధివిధానాలను ఖరారు చేశారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల (పీఏసీఎస్) డైరెక్టర్లు, ఛైర్మన్ల పదవులతో పాటు మార్కెట్ కమిటీలు, దేవస్థాన కమిటీలు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఇతర కీలక నామినేటెడ్ పోస్టులను త్వరితగతిన, పారదర్శకంగా భర్తీ చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా పార్టీ కోసం కష్టపడిన వారికి ఈ పదవుల్లో పెద్దపీట వేయాలని కీలక నిర్ణయం తీసుకున్నారు.

## డ్రగ్స్ మహమ్మారి నుంచి యువతను

# కాపాడాలి



**న్యూ ఢిల్లీ :** భారత్ లక్ష్య సాధనలో యువత ఆరోగ్యమే అత్యంత కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. "వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్"లో భాగంగా చేపట్టిన మాదకద్రవ్య రహిత యువత కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని డ్రగ్స్ రహిత సమాజం దేశాభివృద్ధికి ఎంత అవసరమో వివరించారు. గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంబమైన ఈ కార్యక్రమం ఇప్పుడు 125 ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు కేంద్రప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని చెప్పారు. ఈ ఉద్యమం కేవలం ఓ వ్యక్తి కోసమో, ఓ కుటుంబం కోసమో కాదని వాటన్నింటికి మించి దేశం కోసమని ప్రధాని మోదీ తెలిపారు. దేశం 'వికసిత్ భారత్' దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో యువత శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా, ఆత్మ విశ్వాసంతో ఉండటమే కాకుండా డ్రగ్స్ లాంటి మహమ్మారులకు దూరంగా ఉండటం అత్యంత ఆవశ్యకమని ప్రధాని సూచించారు. మాదక ద్రవ్యాల స్మగ్లర్లు, డ్రగ్స్? దుర్వినియోగంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని ప్రధాని మోదీ చెప్పారు. అరెస్టులు గణనీయంగా పెరిగాయని, వేల కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. డ్రగ్స్? వినియోగం వల్ల కలిగే తాత్కాలిక ఉత్సాహం మీ కెరీర్, వ్యక్తిగత జీవితాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని అన్నారు. దేశ యువత మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని, ఇందుకోసం అన్ని రకాల డ్రగ్స్? వినియోగానికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## అలా హామీ ఇస్తేనే వచ్చే ఎన్నికల్లో పోటీ..

# లేకుంటే తప్పుకుంటా



**సికింద్రాబాద్:** వచ్చే శాసనసభ ఎన్నికల్లో పోటీపై తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తన సొంత నియోజకవర్గం నల్లగొండలోని ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన నియోజకవర్గ ఓటర్లకు ఓ కండిషన్ పెట్టారు. వచ్చే ఎన్నికల్లో తనను రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని మాట ఇస్తేనే తాను పోటీలో ఉంటానని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. ఒకవేళ స్పష్టమైన హామీ రాకుంటే అసలు ఎన్నికల ప్రక్రియ నుంచే తప్పుకుం టానని ప్రకటించి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు తెరతీశారు. స్వయంగా తాను ఎన్నికల ప్రచారానికి రాకపోయి నా, ఇప్పటి వరకు నియోజక వర్గంలో తాను చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షే మాన్ని చూసి ఓట్లు వేయాలని ఆయన పిలుపుని చ్చారు. ఈ క్రమంలో తన రాజకీయ జీవితం, సొంత ఆస్తుల గురించి కూడా మంత్రి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా, పలుసార్లు మంత్రిగా ఉన్నపటికీ తనకు సొంత ఇల్లు, భారీగా ఆస్తులు లేవని ఆయన చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో తాను ఇప్పటికీ అద్దె ఇంట్లోనే నివాసం ఉంటున్నానని, తమ పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తుల తప్ప తాను సొంతంగా సంపాదించుకున్నవి లేవని పేర్కొన్నారు. నల్లగొండ అభివృద్ధే తన ధ్యేయమని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసమే పనిచేస్తానని వెంకటరెడ్డి పేర్కొన్నారు.

## సికింద్రాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన

# లష్కర్ బోనాలు

- వైభవోపేతంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు
- అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి భక్తుల ప్రత్యేక పూజలు
- మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి



**సికింద్రాబాద్:** సికింద్రాబాద్‌లో లష్కర్ బోనాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన సీఎంకు నిర్వాహకులు మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. సీఎంతో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్?లు ఉన్నారు. కొండా సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారుఅమ్మవారికి బంగారు బోనం సమర్పించిన పొన్నం : అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని, ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, బంగారు బోనం సమర్పించారు. అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు పడాలని వేడుకున్నట్లు వివరించారు. భక్తులకు మహంకాళి అమ్మవారు దేదీప్యమానంగా దర్శనం ఇస్తున్నారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు : తెల్లవారుజాము నుంచే అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించేందుకు ఉజ్జయిని మహంకాళి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆరు క్యూలైన్లను ఏర్పాటు చేసి అమ్మవారిని దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నారు. బోనంతో వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో 2,500 మంది పోలీసులతో భద్రతను ఏర్పాటు చేశారు. 500 మంది ప్రత్యేక వాలంటీర్లు సేవలందిస్తున్నారు. బోనాల సందర్భంగా నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు.

## ఏపీ ప్రభుత్వం-ఆస్ట్రేలియా మధ్య

# 4 కీలక ఒప్పందాలు



**అమరావతి :** ఏపీ ప్రభుత్వం, ఆస్ట్రేలియాలోని ప్రముఖ విద్యా, పరిశోధన, పారిశ్రామిక సంస్థల మధ్య క్లీన్ ఎనర్జీ, సమ్మిళిత విద్య, మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో నాలుగు వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఇటీవల మంత్రి లోకేశ్ జరిపిన ఆస్ట్రేలియా పర్య టనలో భాగంగా అక్కడి ప్రతినిధులను ఆహ్వానించి, రాష్ట్రంలో ఉన్న రాయితీల ను వివరించిన ఫలితంగా ఈ చారిత్రాత్మక భాగస్వామ్యం సాధ్యమైంది.ఈ మేరకు ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో మంత్రి లోకేశ్, ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో ఈ ఎంవోయూలపై ఇరుపక్షాల ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ ఒప్పందాల్లో భాగంగా విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్, ఐఐటీ తిరుపతి, సిడ్నీకి చెందిన యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ సంయుక్తంగా ఐఐటీ తిరుపతిలో 'సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయనున్నాయి. దీని ద్వారా ఏపీని సోలార్ పీవీ తయారీ, సోలార్ ప్యానెళ్ల రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ పరిశోధనలకు జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడమే కాకుండా, పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా యూఎన్ఎస్‌డబ్ల్యూ విద్యా శిక్షణా కార్యక్రమాలను రూపొందిస్తుంది.

## కృష్ణా, గోదావరి జలాలపై స్పష్టమైన

# విధానం ఉండాలి



**రాజమండ్రి, ఆగస్టు 02:** గోదావరి, కృష్ణా జలాల వివాదాల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం) రాజమండ్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమిలో భాగస్వామ్య పార్టీలు వేరైనా, ప్రభుత్వాల బాధ్యత రైతుల ప్రయోజనాలను కాపాడటమేనని ఉద్ఘాటించారు.పోలవరం ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నిర్మించకపోతే విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉండదని కిరణ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో పోలవరం ముంపు పరిధిలోని భూసేకరణ కోసం ఏపీ ప్రభుత్వం తక్షణమే ఆ రాష్ట్రాలతో సంప్రదింపులు ప్రారంభించాలన్నా రు. 'ఒడిశాలో భూసేకరణ కోసం అవసరమైతే 10 నుంచి 15 రెట్లు పరిహారం ఇచ్చినా నష్టం లేదు. ఈ విషయాన్ని నేను స్వయంగా సీఎం చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లాను' అని వెల్లడించారు.కృష్ణా జలాల విషయంలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్న ఆయన.. ఈ విషయంలో ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. 'ముఖ్యమంత్రులు కలవడంలో తప్పులేదు, కానీ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏం సాధిస్తున్నారనేదే ముఖ్యం' అని అన్నారు. గతంలో తాను కృష్ణా జలాల పరిరక్షణ కోసమే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను

# ప్రజా ఉద్యమంగా నిర్వహిద్దాం



**హైదరాబాద్, ఆగస్టు 2 :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రజా ఉద్యమంగా నిర్వహి ద్దామని తెలంగాణ మంత్రి సీతక్క వ్యాఖ్యానిం చారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 'తల్లి పాలే శిశువుకు తొలి హక్కు.. తొలి టీకా' అని తెలిపారు. ఈరోజు(ఆదివారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు.బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలి..బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలని మంత్రి పేర్కొన్నారు. మొదటి 6 నెలలు కేవలం ఈ పాలే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలపై అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ పాలపై ఉన్న అపోహలను తొలగిద్దామని తెలిపారు. ఆరోగ్యవంతమైన చిన్నారులే ఆరోగ్య తెలంగాణకు పునాది అని ఉద్ఘాటించారు. ప్రతి ఇంటికి 'తల్లి పాలే తొలి టీకా' సందేశం తీసుకెళ్లాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యంపై సమాజమంతా బాధ్యత తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.

సోమవారం, ఆగస్టు 03, 2026
TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD
2

# హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా ముఠా గుట్టురట్టు

- **ఇద్దరు అరెస్ట్**
- **13.24 లక్షల విలువైన మత్తు పదార్థాలు స్వాధీనం**




**హైదరాబాద్ :** హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అధికారులు, హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పోలీసులతో కలిసి నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో డ్రగ్స్ సరఫరా ముఠాను ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. అరెస్టైన వారిలో మొహమ్మద్ సైఫ్ (31), చార్మినార్‌కు చెందిన స్థానిక డ్రగ్ పెడ్లర్ కాగా, సమీర్ బాబుభాయ్ వాఘేలా (25) ముంబైలోని కుర్లా వెస్ట్‌కు చెందిన డ్రగ్స్ రవాణాదారుడిగా పోలీసులు గుర్తించారు. నిందితుల వద్ద నుంచి 120 గ్రాముల హైడ్రోపోనిక్ గంజాయి, 5 గ్రాముల కొకైన్, 27 ఎల్ఎస్‌డీ బ్లాట్స్, రెండు మొబైల్ ఫోన్లు, ఒక మారుతి సుజుకి బలెనో కారు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలు, ఇతర వస్తువుల మొత్తం విలువ సుమారు 13.24 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

**ముంబై నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా**

పోలీసుల దర్యాప్తులో, మొహమ్మద్ సైఫ్ ముంబైకి చెందిన పరారీలో ఉన్న డ్రగ్స్ సరఫరాదారు నుంచి సమీర్ బాబుభాయ్ వాఘేలా ద్వారా మత్తు పదార్థాలను తెప్పించుకుని, హైదరాబాద్‌లో తన స్థానిక నెట్‌వర్క్ ద్వారా వినియోగదారులకు విక్రయిస్తూ అక్రమంగా లాభాలు ఆర్జిస్తున్నట్లు వెల్లడైంది. పరారీలో ఉన్న ప్రధాన సరఫరాదారుడిని పట్టుకునేందుకు, అలాగే ఈ డ్రగ్స్ రాకెట్‌లో ఉన్న ఇతర సభ్యులను గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

**ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి**

నగరంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు సహకరించాలని హైదరాబాద్ సిటీ పోలీసులు కోరారు. డ్రగ్స్ విక్రయం, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీసులు హామీ ఇచ్చారు.

# మీ..సేవ చారిత్రాత్మక రికార్డు

- **ఒకే రోజులో 2.20 లక్షల లావాదేవీలు**
- **దేశంలోనే నంబర్-1 ప్రభుత్వ డిజిటల్ సేవా వేదికగా మీ సేవ**
- **ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి**

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక డిజిటల్ పౌర సేవా వేదిక మీ సేవ మరో కీలక మైలురాయిని చేరుకుంది. జూలై 31, 2026 (శుక్రవారం) ఒక్క రోజులోనే 2,20,172 లావాదేవీలు నమోదు చేసి ఇప్పటివరకు అత్యధిక రోజువారీ లావాదేవీల రికార్డును సృష్టించిందని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, పౌర కేంద్రిత ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మీ సేవ వేదికను నిరంతరం బలోపేతం చేస్తోందన్నారు. సేవల విస్తరణ, సాంకేతిక పరిజ్ఞానం అప్‌గ్రేడ్, వ్యవస్థ పనితీరు మెరుగుదల, కొత్త పౌర సేవల సమీకరణ వంటి చర్యల ఫలితంగానే ఈ రికార్డు సాధ్యమైందని పేర్కొన్నారు. సాధారణంగా మీ సేవ ద్వారా రోజుకు 70 వేల నుంచి 80 వేల వరకు లావాదేవీలు నమోదవుతుండగా, ఒక్క రోజులోనే 2.20 లక్షలకు పైగా లావాదేవీలు జరగడం ప్రభుత్వ డిజిటల్ పాలనపై ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని మంత్రి అన్నారు. రికార్డు నమోదైన రోజున అత్యధికంగా ఫ్యామిలీ కార్డ్ దరఖాస్తులు, రవాణా శాఖ సేవలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులు ఎక్కువగా నమోదైన సేవలుగా నిలిచాయి. అపూర్వ స్థాయిలో లావాదేవీలు జరిగినప్పటికీ ఎలాంటి సాంకేతిక అంతరాయం లేకుండా సేవలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా మీ సేవ దేశంలోనే అత్యంత సమర్థవంతమైన, విశ్వసనీయ ప్రభుత్వ డిజిటల్ సేవా వేదికగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీ సేవ కేంద్రాల నిర్వాహకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సాంకేతిక బృందాలకు మంత్రి అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మీ సేవ ద్వారా ఫ్యామిలీ కార్డ్ దరఖాస్తులు, ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, రిజిస్ట్రేషన్ సేవలు, ప్రభుత్వ మరియు యుటిలిటీ బిల్లుల చెల్లింపులు, రవాణా శాఖ సేవలు సహా పలు ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులో ఉ



న్నాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పౌర సేవలను మీ సేవలో చేర్చి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సేవల వేగం, నాణ్యత, పారదర్శకత, సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని డిజిటల్ గవర్నెన్స్‌లో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# డేటా సైన్స్‌లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన రాజరాజేశ్వరికి ఘన సత్కారం





**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి :** కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్ డివిజన్‌కు చెందిన కుమారి అగ్నిమండల రాజరాజేశ్వరి గీతం హైదరాబాద్‌లో ఎం.టెక్ డేటా సైన్స్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఆమె ఈ ఘనవిజయం సాధించిన సందర్భంగా వసంతనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధిస్తే సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. రాజరాజేశ్వరి సాధించిన ఈ విజయం వసంతనగర్ డివిజన్‌కే కాకుండా కూకట్‌పల్లి నియోజకవర్గానికి కూడా గర్వకారణమని అన్నారు. గీతం యూనివర్సిటీ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ప్రతిభను గుర్తించిన యూనివర్సిటీ యాజమాన్యం, విశాఖపట్నం లోక్‌సభ సభ్యుడు, గీతం యూనివర్సిటీ ప్రెసిడెంట్ మతుకుమిల్లి భరత్ చేతుల మీదుగా, అలాగే ప్రముఖ సినీ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి చేతుల మీదుగా గోల్డ్ మెడల్, మెమెంటో, ప్రతిభా సర్టిఫికెట్‌ను అందజేసింది. ఈ విషయం తెలుసుకున్న మందలపు సాయిబాబు చౌదరి మరోసారి రాజరాజేశ్వరిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రాజరాజేశ్వరి తల్లి శ్రీమతి అగ్నిమండల విజయలక్ష్మిని కూడా ప్రత్యేకంగా అభినందించారు. స్వయంకృషితో తన ఇద్దరు పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న ఆమె సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగం కార్యదర్శిగా నీలా రవీందర్ నియామకం



**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ ఆగస్ట్02:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా షాద్ నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ యువ నాయకులు నీలా రవీందర్ నియమితులయ్యారు. ఈ నియామకం పట్ల ఆర్యవైశ్య సంఘం వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.?ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పదవిని అలంకరించేందుకు అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ గారికి మరియు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ గందే సురేష్ కి నీలా రవీందర్ ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలిపారు.

**సుదీర్ఘ సామాజిక, సేవా ప్రస్థానం:**

నీలా రవీందర్ గత దశాబ్ద కాలానికి పైగా వివిధ సేవా, సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ వస్తున్నారు:

**2010:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కార్యవర్గ సభ్యుడిగా తొలిసారిగా బాధ్యతలు చేపట్టి సంఘం బలోపేతానికి కృషి చేశారు.

**2017:** షాద్ నగర్ వాసవి క్లబ్ మరియు 2024 రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారిగా బాధ్యతలు నిర్వర్తించి, ఆర్థిక నిర్వహణలోనూ, సేవా కార్యకలాపాలలోనూ తనదైన ముద్ర వేసారు.?మరియు అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వస్తున్న ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం తాజాగా అత్యంత కీలకమైన రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శి బాధ్యతలను అప్పగించింది. అభినందనల వెల్లువ. రాష్ట్ర కార్యదర్శిగా ప్రమాణస్వీకారం చేసిన నీల రవీందర్‌ను పలువురు రాజకీయ, సామాజిక, కుల సంఘాల ప్రముఖులు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులు ఘనంగా అభినందించారు. భవిష్యత్తులోనూ ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, సమాజానికి మరింత సేవనందించాలని ఆకాంక్షించారు. ఈ నియామకం ద్వారా షాద్ నగర్ ప్రాంతానికి రాష్ట్ర స్థాయిలో మరోసారి ప్రాతినిధ్యం దక్కడం పట్ల స్థానిక ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# చెత్త కుప్పలుగా మారుతున్న శంకరపల్లి పరిసర ప్రాంతాలు



- **శంకర్పల్లి కనీస బాధ్యతను మరిచిన ప్రవాస శంకర్పల్లి వాసులు**

**ఆదాబ్ సైబరాబాద్, శంకర్ పల్లి :** సాయంత్రం 7 అయితే చాలు శంకర్పల్లి మొత్తం చెత్తకుప్పలమయం ఇంటి ముందుకు చెత్త బండి వస్తున్న బండిలో చెత్త వేయని దయనీయ పరిస్థితి శంకర్పల్లిని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దాలంటే ప్రజల సహకారం తప్పనిసరి. సంక్రాంతి సందర్భంగా ఒకసారి మాత్రమే ఇంటి ముందు గొబ్బెమ్మలు వేసి పండుగ వాతావరణాన్ని సృష్టించే ప్రజలు, కొన్నిచోట్ల మాత్రం ప్రతిరోజూ రాత్రివేళ రోడ్ల పక్కనే చెత్త కుప్పలు వేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరిస్తున్నప్పటికీ, కొందరు చెత్త బండి వచ్చినా అందులో వేయకుండా ప్లాస్టిక్ సంచుల్లో కట్టి రాత్రి వేళల్లో రోడ్ల పక్కన, వీధుల చివరల్లో, ఖాళీ స్థలాల్లో పడేస్తున్నారు. ఉదయం అయ్యేలోపే వీధి కుక్కలు వాటిని చింపివేయడంతో చెత్త రోడ్లంతా వ్యాపించి అసహ్యకరంగా మారుతోంది. వర్షాకాలం కావడంతో ఈ చెత్తలోని ప్లాస్టిక్ సంచులు డ్రైనేజీల్లో చేరి మురుగునీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్నాయి. ఫలితంగా డ్రైనేజీలు పొంగిపొర్లి మురుగునీరు రోడ్లపైకి వస్తోంది. చెత్త నుంచి వచ్చే దుర్వాసన, దోమల పెరుగుదల, అంటువ్యాధుల ముప్పు ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా చెత్త కుప్పల సమీపంలోని వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుర్వాసన కారణంగా కస్టమర్లు దుకాణాల వద్ద ఎక్కువసేపు ఉండకుండా వెళ్లిపోతున్నారని వారు వాపోతున్నారు. ఒకవైపు “మున్సిపల్ అధికారులు చెత్త తొలగించడం లేదు” అంటూ ఫిర్యాదులు చేస్తున్న కొందరు, మరోవైపు తమ ఇంటి చెత్తను రోడ్లపైనే వేయడం పరిస్థితిని మరింత దిగజారుస్తోందని స్థానికులు అంటున్నారు. స్థానికులు, అధికారులు కలిసి పనిచేస్తేనే “క్లీన్ శంకర్పల్లి -- గ్రీన్ శంకర్పల్లి” లక్ష్యం సాకారం అవుతుందని అభిప్రాయపడుతున్నారు. ప్రజలు చెత్తను తప్పనిసరిగా మున్సిపల్ చెత్త బండికే



అందజేయాలని, రోడ్లపై పడేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాలపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.”పరిశుభ్రమైన శంకర్పల్లి... అందమైన శంకర్పల్లి” అనేది ప్రతి ఒక్కరి బాధ్యతతోనే సాధ్యమవుతుంది.

# పెట్టుబడుల పేరుతో రూ.52 కోట్ల మోసం

- **కేరళలో పట్టుబడ్డ ప్రధాన నిందితుడు**
- **భద్రాద్రి కొత్తగూడెం పోలీసుల ఆపరేషన్**
- **35 వాహనాలు, భవనం, ప్లాట్ స్వాధీనం**



**ఆదాబ్ సైబరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం :** అమాయక ప్రజలకు భారీ లాభాల ఆశ చూపించి కోట్ల రూపాయలు వసూలు చేసిన పెట్టుబడి మోసం గుట్టును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు రట్టు చేశారు. సుమారు రూ.52 కోట్ల ఆర్థిక మోసం కేసులో ప్రధాన నిందితుడు బేతంపూడి భరత్ కుమార్ను కేరళలో అరెస్టు చేసిన పోలీసులు, అతడి నేరార్జిత ఆస్తులుగా గుర్తించిన 35 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే భద్రాచలంలోని మూడు అంతస్తుల భవనం, విలువైన ప్లాట్‌ను గుర్తించి స్వాధీనం చేసుకునే ప్రక్రియ ప్రారంభించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన లక్ష్మీదేవిపల్లి పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఆధారాలను సేకరించి నిందితుడి ఆచూకీ కనుగొన్నారు. కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించిన వివరాల ప్రకారం, నిందితుడు భద్రాచలంలోని ఐటీసీ పేపర్ బోర్డ్స్‌లో లేబర్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నానని చెప్పి, తనతో భాగస్వామ్యం చేస్తే భారీ కాంట్రాక్టులు ఇప్పించి అధిక లాభాలు అందిస్తానని నమ్మించి పలువురి నుంచి కోట్ల రూపాయలు సేకరించాడు. పెట్టుబడిదారుల్లో విశ్వాసం కల్పించేందుకు నకిలీ భాగస్వామ్య ఒప్పందాలు, తప్పుడు పత్రాలు రూపొందించడమే కాకుండా, లాభాల్లో నాలుగు శాతం వాటా ఇస్తామని హామీలు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. అంతేకాకుండా బీకే నాయుడు అండ్ కో.,రాజేశ్వరి ట్రావెల్స్ పేర్లతో సంస్థలను నిర్వహిస్తూ మోసపూరిత కార్యకలాపాలను సాగించినట్లు దర్యాప్తులో తేలింది. బాధితుల ఫిర్యాదుల ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు బ్యాంకు లావాదేవీలు, ఆర్థిక రికార్డులు, సాంకేతిక ఆధారాలను విశ్లేషించి నిందితుడు కేరళ రాష్ట్రంలోని పాలా ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. ప్రత్యేక బృందం అక్కడికి వెళ్లి అరెస్టు చేసి ట్రాన్సిట్ వారెంట్‌పై జిల్లాకు తరలించింది. పోలీసుల విచారణలో నిందితుడు అక్రమంగా సంపాదించిన ఆస్తుల వివరాలు బయటపడ్డాయి. 6 బస్సులు, ఒక వాటర్ ట్యాంకర్ లారీ, 3 ట్రాక్టర్లు, 2 వ్యవసాయ పరికరాలు, 7 కార్లు, 14 ద్విచక్ర వాహనాలు, 2 ట్రైలర్లు కలిపి మొత్తం 35 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా భద్రాచలం రాజీవ్‌నగర్ కాలనీలో నిర్మించిన మూడు అంతస్తుల భవనం, ఒక ప్లాట్‌ను నేరార్జిత ఆస్తులుగా గుర్తించారు. ఈ కేసులో పూర్తి మనీ ట్రైల్‌ను వెలికితీసేందుకు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. మరికొందరి ప్రమేయం ఉందా, ఇంకా ఎన్ని ఆస్తులు కొనుగోలు చేశారు, బాధితుల సంఖ్య ఎంత అనే అంశాలపై ప్రత్యేక బృందాలు విచారణ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. అధిక లాభాలు వస్తాయని చెప్పే పెట్టుబడి పథకాలను నమ్మి డబ్బులు పెట్టే ముందు సంస్థ చట్టబద్ధత, ప్రభుత్వ అనుమతులు, ఆర్థిక విశ్వసనీయతను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అనుమానాస్పద పెట్టుబడి పథకాలపై సమాచారం ఉన్నా లేదా మోసానికి గురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ భారీ ఆర్థిక మోసం కేసును ఛేదించిన లక్ష్మీదేవిపల్లి పోలీసు సిబ్బంది, జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు.




# బాల్యమిత్రున్ని ఆదుకున్న స్నేహితులు

- **ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మిత్రుడికి ఆర్థిక సాయం,**
- **రూ 30 వేల చేయూత అందించిన కీసర్గ్రానూ 2010-11 పూర్వ విద్యార్థులు,**



**ఆదాబ్ సైబరాబాద్, కీసర :** స్నేహితుల దినోత్సవం సందర్భంగా కీసర జెడ్పీహెచ్ఎస్(ZPHS) ప్రభుత్వ పాఠశాల 2010-11విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఆరోగ్యసమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ సహచర మిత్రుడు సీహెచ్ మధుకు రూ.30 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించి స్నేహబంధం గొప్పతనాన్ని చాటి చెప్పారు. మధు ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న బాల్యమిత్రులు వెంటనేస్పందించి,స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి రూ.30 వేల రూపాయలు సహాయ నిధిని సమీకరించారు. అనంతరం ఆ మొత్తాన్ని మధుకు అందజేసి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, “స్నేహితుడి కష్టం మా కష్టమే. ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న మధుకు అండగా నిలవడం మా బాధ్యతగా భావించాం. అవసరమైతే భవిష్యత్తులోనూ మా పూర్తిసహకారం కొనసాగు తుంది”అని తెలిపారు. ఆర్థికసాయం అందు కున్న సీహెచ్ మధు, తనను మరచిపోకుండా అండగా నిలిచిన సహచర మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థులు చేపట్టి ఈ మానవతా కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. కష్టకాలంలో స్నేహితుడికి చేయూతని వ్వడమే నిజమైన స్నేహమని ఈ ఘటన మరోసారి నిరూపించింది. బాల్యమిత్రులు ఒకచోటకలుసు కుని స్నేహితుల రోజు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. తమ పాత జ్ఞాపకాలను నెమరు

TGTEL/26/A4985

## రోజుకు కూలీ... రాత్రికి డ్రగ్ డీలర్..!




**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్:** నగరంలోని చందానగర్‌లో ఎక్సైజ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) అధికారులు భారీ డ్రగ్ రాకెట్‌ను ఛేదించారు. ఈ ఆపరేషన్‌లో సుమారు 7.5 లక్షల విలువైన 14.77కిలోల గంజాను స్వాధీనం చేసుకుని, బీహార్ రాష్ట్రంలోని పాట్నాకు చెందిన 28ఏళ్ల వ్యక్తినిఅరెస్ట్ చేశారు. ప్రాథమిక విచారణలో నిందితుడు రోజువారీ కూలీ పనులు చేస్తూ జీవనం సాగించేవాడని, తక్కువ ఆదాయంతో కుటుంబ అవసరాలు తీర్చలేక ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో డ్రగ్ పెడ్లింగ్‌లోకి అడుగుపెట్టినట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గంజాను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసిన అధికారులు అతడిని న్యాయ స్థానంలో హాజరుపరిచారు.ఈ వ్యవహారానికి సంబంధించి మరికొందరి ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు లేదా ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ గడి మైసమ్మ తల్లి దేవాలయంలో వ్యాసరచన పోటీ నిర్వహణ



**ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:** మేడ్చల్‌లోని శ్రీ గడి మైసమ్మ తల్లి దేవాలయంలో "స్వదేశీ వస్తు వినియోగం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ – వికసిత భారత్" అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. విద్యార్థుల్లో దేశభక్తి, స్వదేశీ వస్తువుల వినియోగంపై అవగాహన పెంపొందించడం, అలాగే వారి రచనా ప్రతిభను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ పోటీని లక్ష్యంగా ఈ పోటీని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఈ నెల 23వ తేదీన జరిగే బోనాల ఉత్సవాల సందర్భంగా బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

## గూడూరుపాడులో బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో పరామర్శ కార్యక్రమం




- **బాధిత కుటుంబాలకు అండగా అల్లిక వెంకటేశ్వరరావు**

**ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం/గూడూరుపాడు :** ఖమ్మం రూరల్ మండలంలోని గూడూరుపాడు గ్రామంలో బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పలువురు కుటుంబాలను పరామర్శించి వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ, ధైర్యం చెప్పి సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హర్షిణి డెవలపర్స్ అధినేత, ఏదులాపురం సొసైటీ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకులు, అల్లిక వెంకటేశ్వరరావు, గూడూరుపాడు బీఆర్ఎస్ యూత్ సభ్యులు మరియు గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు. మొదటగా ఎస్సీ కాలనీలోని స్టాలిన్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం నాలుగో వార్డుకు చెందిన లంజపల్లి నరేష్ కుటుంబాన్ని కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల మోకాలి శస్త్రచికిత్స చేయించుకున్న బండి రవిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే బండి గోపి, బండి గోపయ్య, కుర్రి సంగయ్య, గుజ్జర్లపూడి వెంకటేశ్వర్లు తదితరులను కూడా పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం, వారి కష్టసుఖాల్లో భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి సహకరించిన గ్రామ పెద్దలు, యువత, బీఆర్ఎస్ యూత్ సభ్యులు మరియు గ్రామ శాఖ నాయకులకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

### బరువు పెరుగుతామనే భయం ఉందా.. అయితే ఈ ఆహారాలను తినండి..

బరువు పెరుగుతామనే భయంతో చాలామంది కొన్ని ఆహారాలను పూర్తిగా దూరం పెడుతుంటారు. అయితే అన్ని ఆహారాలు ఒకేలా ఉండవు. జీరో కేలరీ ఆహారాలు అంటూ ఏవీ లేకపోయినా, కొన్ని ఆహారాల్లో పీచు (ఫైబర్), ప్రోటీన్ ఎక్కువగా ఉండటం వల్ల అవి ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. దీంతో ఆకలి తగ్గి, మొత్తంగా తీసుకునే కేలరీల పరిమాణం కూడా తగ్గుతుంది.

### వారం రోజులైనా దివ్యాంగ యువకుడి ఆచూకీ లేదు






**ఆదాబ్ సైబరాబాద్, జవహర్‌నగర్:** మానసిక వైకల్యంతో బాధపడుతున్న 24 ఏళ్ల అఖిల్ కనిపించకుండా పోయి వారం రోజులు గడిచినా ఆచూకీ లభించలేదు. అంబేద్కర్‌నగర్‌లోని ఇంటి నుంచి గత ఆదివారం బయటకు వెళ్లిన అతడు తిరిగి రాలేదు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు గాలింపు చేపట్టారు. అఖిల్‌కు సరిగా మాట్లాడటం రాకపోవడంతో కేసును ప్రత్యేకంగా పరిగణించి గాలింపు వేగవంతం చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. సమాచారం తెలిసిన వారు 9866784884కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

### మేడ్చల్: ట్రాన్స్‌ఫార్మర్ పనులను వెంటనే నిలిపివేయాలి

**కౌన్సిలర్ ఓం ప్రకాష్**



**అదాబ్ సైబరాబాద్,మేడ్చల్:** మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగవరం గ్రామం 18వ వార్డులో బస్‌స్టాప్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ పనులను వెంటనే నిలిపివేయాలని కౌన్సిలర్ ఓం ప్రకాష్ డిమాండ్ చేశారు.నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు, భద్రతాపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా పనులు చేపట్టడం సరైన విధానం కాదని విమర్శించారు.ఈ వ్యవహారంలో అసిస్టెంట్ లైన్‌మ్యాన్ శ్రీధర్ రెడ్డి ప్రజల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే పనులను నిలిపివేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు.

## భగవద్గీత సందేశంతో ఆధ్యాత్మిక వెల్లువ..

### ఘనంగా ముగిసిన తొమ్మిది రోజుల గీతా పారాయణ మహోత్సవం



- **400 మందికిపైగా మహిళా భక్తుల విశేష పాల్గొనడం**
- **భగవద్గీత మానవ జీవితానికి శాశ్వత మార్గదర్శిని: మహేశ్వర శర్మ సిద్ధాంతి**
- **తొమ్మిదేళ్లుగా నిరంతర గీతా ప్రచారంతో గీతా వాహిని సేవలు ప్రశంసనీయం**

**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా :** వికారాబాద్ పట్టణంలోని వైభవలక్ష్మి ఆలయంలో గీతా వాహిని ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన భగవద్గీత పారాయణ మహోత్సవం ఆదివారం ఘనంగా ముగిసింది. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పలు దేవాలయాల్లో నిర్వహించిన ఈ పారాయణ కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపగా, ఆలయ ప్రాంగణం గీతా పారాయణం, మంత్రోచ్చారణలతో భక్తిమయ వాతావరణాన్ని సంతరించుకుంది. గీతా వాహిని సంస్థ గత తొమ్మిదేళ్లుగా నిరంతరంగా విధానం, దైవారాధనలో పాటించాల్సిన నియమాలు, పూజా విధానాలు, వివిధ వ్రతాలను శాస్త్రోక్తంగా ఎలా ఆచరించాలి, సనాతన ధర్మ సంప్రదాయాలను ఎలా పరిరక్షించాలి అనే అంశాలను సులభంగా వివరించారు. భక్తి, సేవ, ధర్మం, సత్సంకల్పం, నిత్య పారాయణం ద్వారా కుటుంబాల్లో శాంతి, సౌభాగ్యం, ఆధ్యాత్మిక వికాసం నెలకొంటాయని ఆయన అన్నారు. ఆయన ప్రసంగం భక్తులను విశేషంగా ఆకట్టుకుని ఆధ్యాత్మిక చింతనలో ముంచెత్తింది. ఈ కార్యక్రమంలో సుమారు 400 మందికిపైగా మహిళా భక్తులు, కాలనీ వాసులు, వికారాబాద్ పట్టణం, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గీతా వాహిని అధ్యక్షురాలు శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి జయశ్రీ, కమిటీ సభ్యులు మాధురి, విజయలక్ష్మి, ఝాన్సీ రాణి, నీరజ, సంజీవరాణి, కరుణ, సునీత, సరిత,



భగవద్గీత ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తూ, గీతలోని జీవన విలువలు, ధర్మబోధనలు, ఆధ్యాత్మిక సందేశాలను సమాజానికి చేరవేస్తూ విశేష సేవలు అందిస్తోంది. మహోత్సవ ముగింపు కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా ఫసల్వాడి జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు మహేశ్వర శర్మ సిద్ధాంతి ముఖ్య అతిథిగా హాజరై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భగవద్గీత మానవ జీవితానికి శాశ్వత మార్గదర్శిని అని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు అర్జునుడికి అందించిన గీతా సందేశం నేటి సమాజానికీ అత్యంత అవసరమని తెలిపారు. అలాగే మహిళలు కుటుంబ వ్యవస్థకు మూలస్తంభాలని పేర్కొంటూ, వారి జీవన లక్ష్మి, సరళ, వరలక్ష్మి, నాగరాణి, అనిత, స్వాతి, ఆలయ నిర్వహకురాలు స్వరూప రమేష్, ఆలయ అర్చకులు విక్రమ్, వికారాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ దీప భక్తవత్సలం, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు సదానంద్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ గౌడ్, అమరేందర్ రెడ్డి, నర్సింలు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులు భగవద్గీత బోధనలను తమ నిత్య జీవితంలో ఆచరిస్తామని సంకల్పం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి భక్తునికి, మహిళలకు, సేవకులకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## గద్దర్ వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ





**ఆదాబ్ సైబరాబాద్, జవహర్‌నగర్:** ప్రజా గాయకుడు గద్దర్ మూడో వర్ధంతి సందర్భంగా ఆగస్టు 6న రవీంద్రభారతిలో నిర్వహించనున్న సభ పోస్టర్‌ను గద్దర్ కుమారుడు సూర్యం, రాష్ట్ర కాంగ్రెస్ దళిత విభాగం వైస్‌చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా, రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా, జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఓబీసీ విభాగం చైర్మన్ పసుపులేటి వీరభాస్కరరావు, కళాకారులు గడ్డం గిరి, యాదగిరి, బీఎస్పీ కృష్ణ, బిక్షు, కార్మికులు పాల్గొన్నారు. ఆగస్టు 6న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బారికేడ్ల తొలగింపునకు నేడు మహాధర్నా



**ఆదాబ్ సైబరాబాద్, కుషాయిగూడ:** బస్‌స్టాప్ వద్ద ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించి బస్సుల రాకపోకలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం 9.30గంటలకు కుషాయిగూడ బస్‌స్టాప్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు కుషాయి గూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకటించింది. బారికేడ్ల వల్ల ప్రజలు, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. 3కే, 17 బస్సులు నిలిచిపోయాయని, ప్రస్తుతం 117 సర్వీస్ మాత్రమే నడుస్తోందని తెలిపింది. కుషాయిగూడ బస్ టెర్మినల్ నుయథాతథంగా కొనసాగించి బారికేడ్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేసింది.



### తెలంగాణ రక్షణ సేన పార్టీ (టిఆర్ఎస్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో

**వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తలపెట్టిన తెలంగాణ సంకల్ప సభ పోస్టర్ ఆవిష్కరణ**





**ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం:** తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ గట్టు కరుణ అధ్యక్షతన వ్యవస్థాపకరాలు శ్రీమతి కలవకుంట్ల కవిత తలపెట్టిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ పోస్టర్ లను ఆవిష్కరణ చేయడం జరిగింది. చలో హైదరాబాద్ సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో ఆగస్టు 6వ తారీకు ఉ దయం 10 గంటలకు జరుగుతుందని కావున ఖమ్మం జిల్లా కేంద్రం నుండి విద్యార్థులు, యువకులు, కార్మికులు, కర్షకులు, మేధావులు, మహిళలు సంబంధ వర్గాల ప్రధానికం కదలి రావాలని పిలుపునిచ్చారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నాం తప్ప సామాజిక న్యాయ తెలంగాణ కోసం మరో పోరాటం చేయాల్సిన అవశ్యకత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శివారెడ్డి, రాష్ట్ర నాయకులు బానోత్ కిషన్ నాయక్, కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి రవి రాథోడ్, పగిడిపల్లి వినోద్ కుమార్, కూరపాటి సురేష్ కుమార్, కొల్లా రఘురాం, పోతురాజు రమాదేవి, సాయికుమార్, జలా శివా యాదవ్, అభిషేక్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, రామ్ భూపాల్ రెడ్డి, సాయి కుమార్ గౌడ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

### అల్యూమినియం ఫాయిల్‌లో ఉంచిన ఆహారాలను తింటున్నారా.. అయితే జాగ్రత్త..



అల్యూమినియం ఫాయిల్ ప్రస్తుతం ప్రతి ఇంట్లో కనిపించే వంటింటి వస్తువుగా మారింది. భోజనం ప్యాక్ చేయడం, గ్రిల్ చేసిన చేపలు, చికెన్, కూరగాయలు వండడం వంటి అనేక పనులకు దీనిని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. అయితే అల్యూమినియం ఫాయిల్‌లో ఆహారాన్ని ఎక్కువసేపు ఉంచడం లేదా అందులోనే వండడం వల్ల కొంత అల్యూమినియం ఆహారంలోకి చేరే అవకాశం ఉంటుందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా పుల్లని, మసాలా ఎక్కువగా ఉండే ఆహారాల విషయంలో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# వైభవోపేతంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు



సికింద్రాబాద్:సికింద్రాబాద్‌లో లష్కర్ బోనాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన సీఎంకు నిర్వాహకులు మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. సీఎంతో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్‌లు ఉన్నారు. కొండా సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు.అమ్మవారికి బంగారు బోనం సమర్పించిన పొన్నం : అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని, ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, బంగారు బోనం సమర్పించారు. అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు పడాలని వేడుకున్నట్లు వివరించారు. భక్తులకు మహంకాళి అమ్మవారు దేదీప్యమానంగా దర్శనం ఇస్తున్నారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు : తెల్లవారుజాము నుంచే అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించేందుకు ఉజ్జయిని మహంకాళి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆరు క్యూలైన్లను ఏర్పాటు చేసి అమ్మవారిని దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నారు. బోనంతో వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో 2,500 మంది పోలీసులతో భద్రతను ఏర్పాటు చేశారు. 500 మంది ప్రత్యేక వాలంటీర్లు సేవలందిస్తున్నారు. బోనాల సందర్భంగా నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు.భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన సీపీ సజ్జనర్ : సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయన, అమ్మవారికి పట్టు వస్త్రాలు, బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నగర సీపీ సజ్జనర్ మీడియాతో మాట్లాడుతూ భాగ్యనగరంలో ఆషాఢ బోనాల పండుగకు ఘనమైన చారిత్రక నేపథ్యం ఉందన్నారు. ప్రస్తుతం నగరవ్యాప్తంగా ఉత్సవాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో సాగుతున్నాయని ప్రస్తుతం నగరవ్యాప్తంగా ఉత్సవాలు అత్యంత తెలిపారు. ఇప్పటికే గోల్కొండ, బల్కంపేట బోనాల జాతరలు ప్రశాంతంగా ముగియగా, ప్రస్తుతం ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజా అమ్మవార్ల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని వివరించారు. భక్తుల భద్రత, రక్షణే ధ్యేయంగా హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖ పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు.

# ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే నా లక్ష్యం



నల్లగొండ, ఆగస్టు 2 : ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. (ఆదివారం) నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు.కంచనపల్లి గ్రామాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. దోమలపల్లి గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తామని తెలిపారు. మూడేళ్లు నల్గొండ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. వారానికి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ మీసేవ




హైదరాబాద్: ప్రభుత్వ సేవలు, లావాదేవీలను ఆన్‌లైన్‌లో ఒకే వేదిక మీద అందిస్తోన్న రాష్ట్ర మీసేవ మరొక రికార్డును నమోదు చేసింది. దీనిద్వారా శుక్ర వారం ఒక్కరోజే 2,20,172 లావాదేవీలు నమోదు అయ్యాయి. ఇలా ఒక్కరోజులో రికార్డు స్థాయిలో ఎలాంటి అంతరాయాలు లేని లావాదేవీల ద్వారా దేశంలోనే నెంబర్ వన్ గవర్నమెంట్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌గా రాష్ట్ర మీసేవ నిలిచిందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మీసేవ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను మరింతగా అభివృద్ధి చేయడం, సేవలను విస్తృత పరచడం, ఆమేరకు ప్రజల వినియోగాన్ని ప్రోత్సహించడంలో ప్రజాప్రభుత్వం చొరవ చూపిస్తోందని, దాంతో కొత్త రికార్డులు నమోదవుతున్నాయన్నారు.

# హైదరాబాద్ సైబర్ క్రైం డీసీపీ అనూహ్య బదిలీ - మెటా ఇండియా అధిపతిపై కేసు పెట్టడమే కారణం!

హైదరాబాద్: సైబర్ క్రైం డీసీపీ అరవింద్? బాబును తెలంగాణ ప్రభుత్వం అనూహ్యంగా ట్రాన్స్‌ఫర్ చేసింది. ఈ మేరకు ఆయనను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా మెటా ఇండియా హెడ్‌పై హైదరాబాద్ సైబర్ క్రైం పీఎస్‌లో కేసు నమోదైన నేపథ్యంలో డీసీపీ ఆకస్మిక బదిలీ విషయం చర్చనీయాంశంగా మారింది.అసలేం జరిగిందంటే? : నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనలు జరిపిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సంబంధించి పలు నకిలీ వార్తలు సోషల్ మీడియాలో ప్రచారం అయ్యాయి. వీటిని కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఖండిస్తూనే వచ్చింది. ఈ క్రమంలోనే మెటాకు చెందిన ఫేస్‌బుక్, ఇన్‌స్టా వంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో ప్రధానిపై ఏఐ జనరేటెడ్ వీడియోలు, అభ్యంతరకర కంటెంట్




ప్రసారమవుతోందని హైదరాబాద్ నగరానికి చెందిన ఇద్దరు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆయా పోస్టులు విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా, తప్పుడు ప్రచారం వ్యాప్తి చేసేలా, శత్రుత్వం పెంచేలా దేశ భద్రతకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయంటూ బీజేపీ సోషల్ మీడియా విభాగం నాయకులు గత నెల 29వ తేదీన నగర సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోషల్? మీడియాలో పోస్టులు ప్రచారం చేసిన వారితో పాటు మెటా ఇండియా హెడ్‌పై చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో కోరారు. ఈ మేరకు సైబర్ క్రైం పోలీసులు 66-సీ, 67 ఐటీఏ-2000-2008, 353(2), 336(4) భారత న్యాయ సంహిత (బీఎన్ఎస్)లో పలు సెక్షన్ల కింద కేసును నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే డీసీపీ అరవింద్? బాబును అనూహ్యంగా బాధ్యతల నుంచి తప్పించారనే విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.మెటాకు కేంద్ర ప్రభుత్వం సమన్లు : ఇటీవల విద్యార్థి నిరసనలను ఉద్దేశించి ప్రధాని మోదీ పోస్టు చేసిన సెల్ఫీ వీడియోను మెటా కొద్దిసేపు తొలగించడం వివాదాస్పదమైన సంగతి విధితమే. దీనిపై స్పందించిన సోషల్ మీడియా సంస్థ క్షమాపణలు తెలియజేసింది. టెక్నికల్ సమస్య కారణంగానే అలా జరిగిందని వివరించింది. అయితే మెటా వివరణతో సంతృప్తి చెందని కేంద్ర ప్రభుత్వం ఆ సంస్థకు సమన్లు జారీ చేసింది. ఈ వారం మెటా ప్రతినిధులు కేంద్ర ఐటీ శాఖ అధికారులతో సమావేశమయ్యే అవకాశం ఉంది.

# కాళేశ్వరం బ్యారేజీల భూగర్భంలో సమస్యలు

హైదరాబాద్ :కాళేశ్వరం బ్యారేజీల్లో కొన్ని వెంట్స్ కింద భూగర్భంలో పలు సమస్యలున్నట్లు తేలింది. నీరెళ్లే మార్గాన్ని వెంట్స్ అంటారు. కొన్నిచోట్ల కేవిటీస్ ఉంది. ఖాళీ ప్రదేశం ఉండి అందులో నీరు నిండటాన్నే కేవిటీస్ అంటారు. పెద్ద బోల్డర్లు, వెదర్ రాక్స్‌తో పాటు రాక్స్ దిగువన పూడిక వంటి సమస్యలున్నట్లు గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్(జీపీఆర్) పరీక్షలో తేలింది. అత్యధికంగా మేడిగడ్డ బ్యారేజీలో 7 వెంట్స్ దిగువన అనామలీస్ ఉన్నట్లు తేలింది. సుందిళ్లలో మూడు, అన్నారంలో ఒక వెంట్ కింద అనామలీస్ ఉన్నట్లు గుర్తించారు.మేడిగడ్డ ఏడో బ్లాక్? దిగువనే ఎక్కువ సమస్య : మిగిలిన వాటిలో చిన్న చిన్న సమస్యలుండగా, మూడు బ్యారేజీల్లో ఎలాంటి అనామలీస్ లేనివి 11 వెంట్స్ ఉన్నట్లు నివేదిక పేర్కొంది. అత్యధికంగా మేడిగడ్డలోని ఏడో బ్లాక్ దిగువన ఎక్కువ సమస్య ఉన్నట్లు ఈ పరీక్ష ద్వారా గుర్తించామని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మేరకు పుణెలోని కేంద్ర జల, విద్యుత్తు పరిశోధనా సంస్థ (సీడబ్ల్యూపీఆర్?ఎస్) డైరెక్టర్ సెల్వబాలన్ రెండ్రోజుల కిందట నీటి పారుదల శాఖకు నివేదిక పంపారు. బ్యారేజీ దిగువన భూగర్భంలో పరిస్థితి ఎలా ఉంది? సీపేజీ మార్గాలేమైనా ఉన్నాయా? గుంతలు లేదా



ఫారిన్ బాడీస్ ఏమైనా ఉన్నాయా అన్నది తెలుసుకోవడానికి జీపీఆర్ పరీక్ష నిర్వహించారు. బ్యారేజీ దిగువన 30 మీటర్ల లోతు వరకు ఈ పరీక్ష ద్వారా అధ్యయనం జరిగినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 217 వెంట్స్?లో జీపీఆర్? పరీక్షలు పూర్తి : మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో మొత్తం 225 వెంట్స్ ఉన్నాయి. ఇందులో 217 వెంట్స్ వద్ద జీపీఆర్ పరీక్షలు జరిగాయి. మేడిగడ్డలో ఎనిమిదో బ్లాక్‌లోని ఏడో వెంట్ ఎగువ భాగంలో, ఐదో బ్లాక్ 35వ వెంట్ వద్ద సమస్య ఉంది. ఏడో బ్లాక్‌లో 17, 18, 19, 20, 21 వెంట్ల వద్ద సమస్యలున్నట్లు జీపీఆర్? పరీక్ష ద్వారా తేలింది. అన్నారంలో బ్లాక్ ఐదులోని 47 ఎగువ భాగంలో, సుందిళ్లలో బ్లాక్ రెండులోని 25, బ్లాక్ మూడులోని 31, బ్లాక్ ఐదులోని 53 గుర్తించినట్లు వెల్లడించింది.మేడిగడ్డలో రాఫ్ట్? కింద శూన్య ప్రాంతం : పరీక్ష చేసిన ప్రతి వెంట్ వద్ద ఎన్ని చోట్ల, ఎంత లోతులో అనామలీస్ ఉన్నాయో గుర్తించింది. మేడిగడ్డలో దిగువన జోన్ల వారీగా ఎక్కడ ఎంత లోతు అనామలీస్ ఉన్నది, ఆ ప్రాంతంలో నీరుండటంతో పాటు ఇసుక జారడం వల్ల సమస్య వచ్చిందని కూడా పేర్కొన్నట్లు తెలిసింది. ఆరు వెంట్ల వద్ద పది అనామలీస్ జోన్లు ఉన్నట్లు పేర్కొంది. దీని వల్ల రాఫ్ట్ కింద శూన్య ప్రాంతం ఉన్నట్లు నివేదిక వెల్లడించిది. ఇలాంటి ప్రాంతాలు సీపేజీ, పైపింగ్ ఏర్పడటానికి అనుకూలంగా ఉంటాయని పేర్కొంది.'ఈ పరీక్షతో నిర్మాణ లోపాలు నిర్ధారించలేం' : భూగర్భంలో పరిస్థితిని అంచనావేయడానికి మాత్రమే జీపీఆర్ పరీక్ష ఉపయోగపడుతుందని సీడబ్ల్యూపీఆర్?ఎస్ తెలిపింది. స్ట్రక్చర్‌లో లోపాలున్నాయన్నది ఈ పరీక్ష ద్వారా నిర్ధారించలేమని పునరావాస పనులు చేపట్టే ముందు అవసరమైన ఇంజినీరింగ్ టెస్టులు చేయాలని సూచించింది. బోర్‌హోల్ అండ్ కోర్ డ్రిల్లింగ్, ఎలక్ట్రికల్ రెసిస్టివిటీ టోమోగ్రఫీ (ఈఆర్?టీ) తదితర పరీక్షలు చేయాల్సి ఉంటుందని తెలిపింది. ఈ పరీక్షలు కూడా ఇప్పటికే పూర్తయినందున ఫలితాల్లో స్ట్రక్చర్ పరిస్థితి తెలుస్తుందని సంబంధిత ఇంజినీర్లు తెలి పారు. ముందుగా భూగర్భ అన్వేషణ పరీక్షలు చేయకపోవడం వల్ల వీటిని గుర్తించ లేకపోయినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

# నిరుద్యోగులను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



ఖమ్మం : అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి తదితర హామీలను అమలు చేయకుండా నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రంగా విమర్శిం చారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు వేణును ఆస్పత్రిలో పరామర్శించిన ఆయన, బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యువకుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అనంతరం మీడియాతో పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. జాబ్ క్యాలెండర్ లేక నిరుద్యోగులంతా నిరుత్సాహంతో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరిస్థితి ఉంది. నోటిఫికేషన్లు వేయడం లేదని నిరుత్సాహంతో, ఫ్రస్టేషన్‌తో ఉన్న యువత ఒత్తిడిలో ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటూ వాళ్ల ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారన్నారు. నిరుద్యోగుల ఆశలను వమ్ము చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి జీవితాలతో చెలగాటమాడుతోందని విమర్శించారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, వారి న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాలు



సికింద్రాబాద్:ఉజ్జయిని మహంకాళి బోనాల వేడుకల్లో మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తలసానికి స్వాగతం పలికారు. ముందుగా ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో ఓం జెండాను ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పుష్కలంగా వర్షాలు కురవాలని పంటలు పాడిపంట చల్లగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాలు అని పేర్కొన్నారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారి దర్శనం, బోనాలు సమర్పించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారని చెప్పారు.సమైక్య రాష్ట్రంలో బోనాల పండును పట్టించుకోలేదని తలసాని గుర్తుచేశారు. బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని డిమాండ్ ఉన్నప్పటికీ చేయలేదని తెలి పారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం బోనాల ఉత్సవాలను రాష్ట్ర పం డుగగా ప్రకటించి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

# ఉత్తర తెలంగాణలో అతివృష్టి, దక్షిణాన అనావృష్టి!

హైదరాబాద్ :జులై నెల నాలుగో వారంలో అనూహ్యంగా ఏర్పడిన వాయుగుండం రాష్ట్ర వర్షపాత అంచ నాలను తలకిందులు చేసింది. సుమారు 44 శాతానికి పైగా వర్షపాత లోటు ఉండొచ్చని వాతావరణ విశ్లేషకులు భావించగా, చివరికి దాదాపు సాధారణ పరిస్థితి (-1శాతం)కి చేరింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు అన్నదాతల ఆశలకు ఊపిరి పోయగా, దక్షిణ జిల్లాల్లో మాత్రం ఇంకా లోటు తీవ్రత కొనసాగుతోంది.జూన్, జులై నెలల్లో -5 శాతం లోటు : నైరుతి రుతుపవనాల్లో జూన్?, జులై నెలలు కలిపి తెలంగాణ రాష్ట్రంలో -5 శాతం సగటు లోటు నమోదైంది. ఈ 2 నెలల్లోనే 357.7 మిల్లీమీ టర్ల వర్షం కురవాల్సి ఉన్నప్పటికీ, 339.3 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే కురిసింది. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రానికి ఈ ఏడాది నైరుతి రుతుపవనాల ఆగమనం ఆలస్యమైంది. వర్షానికి, వర్షానికి మధ్య తీవ్ర అంతరం ఏర్పడిన కారణంగా జూన్‌లో 12 శాతం లోటు నమోదవ్వగా, జులైలోనూ భారీగా వర్షపాత లోటు ఏర్పడుతుందని మొదట్లో అంచనా వేశారు.



అనుకోకుండా ఒడిశా-బంగాల్ తీర ప్రాంతాల్లో ఏర్పడిన వాయుగుం డం ఛత్తీస్‌గఢ్‌పై నుంచి ప్రయాణించడం, దానికి అనుబంధంగా ద్రోణి ఏర్పడటంతో ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై పడింది.అధిక వర్షపాతం ఉన్న జిల్లాలు : 24వ తేదీ తరువాత ఉత్తర భాగంలో విస్తారంగా వర్షాలు కురిశాయి. మంచిర్యాల జిల్లాలో 26 శాతం అధికంగా, జగిత్యాల 23, కామారెడ్డి 21, పెద్దపల్లి 21, మెదక్ 17, రంగారెడ్డి 17, ఆసిఫాబాద్ 15, ములుగు 7, నిర్మల్ జిల్లాలో 6 శాతం అధికంగా వర్షపాతాలు నమోదయ్యాయి. లోటు వర్షపాతం ఉన్న జిల్లాలు : హనుమకొండ -45 శాతం, జనగామ -44, వరంగల్ - 37, సూర్యాపేట - 36, ఖమ్మం - 36, యాదాద్రి - 34, వనపర్తి - 30, గద్వాల జిల్లాలో - 29 శాతం లోటు వర్షపాతం కొనసాగుతోంది. జూన్? 1వ తేదీ నుంచి జులై 31 వరకు 61 రోజులకు (రెండు నెలలకు) గానూ ఇప్పటికి 33 రోజులే వర్షం పడింది. మొత్తం 621 మండలాలకు 253 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. 119 మండలాల్లో అధిక వర్షపాతం నమోదైంది. 235 మండలాల్లో లోటు, మరో 14 మండలాల్లో అధిక లోటు ఉందని అధికారులు చెబుతున్నారు.విస్తరిస్తున్న పంటల సాగు : రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలతో పంటల సాగు విస్తరించింది. మొత్తం 1,32,38,446 ఎకరాలకు గానూ 85,38,203 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. పత్తి పంట సాగు మొత్తం విస్తీర్ణంలో 98 శాతానికి పెరిగింది. వరి పంట 22.86 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వర్షాలతో మొలకెత్తే దశలో ఉన్న పత్తి నిలదొక్కుకుంది.చెరువులు, కుంటల్లోకి చేరిన వరద నీటితో పత్తి పంటకు మరో 2 నెలల వరకు ఎలాంటి సమస్య లేదని అధికారులు వివరిస్తున్నారు. మరోవైపు రైతులు వరి నాట్లు వేస్తున్నారు. వరి స్వల్పకాలిక రకాలు వేస్తేనే ఫలితం ఉంటుందని, పప్పు ధాన్యాలు, నూనె గింజల పంటలు సైతం పండేందుకు వీలుందని అధికారులు చెబుతున్నారు. గతేడాది ఇదే సమయానికి 89,16,058 ఎకరాల్లో పంటలు వేయగా, ఈ ఏడాది 3,77,833 లక్షల ఎకరాలు తక్కువగా ఉంది. అదే సమయంలో మరికొన్ని జిల్లాల్లో లోటు వర్షపాతం ఉంది.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

## డ్రగ్స్ రహిత ఏపీ కోసం కృషి చేస్తున్నాం




**అమరావతి, ఆగస్టు 2 :** మత్తు రహిత సమాజమే లక్ష్యంగా నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనపై దేశవ్యాప్తంగా వంద వారాల కార్యక్రమాన్ని జాతీయ ఉద్యమంగా నిర్వహించాలని ప్రధాని పిలుపు ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఈ జాతీయ ఉద్యమంలో అందరం భాగమవుదామని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికార ంలోకి వచ్చాక 'డ్రగ్స్ వద్దు బ్రో' పేరుతో ఎన్నో చైతన్య కార్యక్రమాలు నిర్వహించామని ప్రస్తావించారు. ఈగల్ అనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సమాజ భాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం అలుపెరుగని కృషి చేస్తున్నామని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## గోదావరి పుష్కరాలకు ఎలక్ట్రిక్ బస్సులు - రాజమహేంద్రవరంలో చార్జింగ్ స్టేషన్ నిర్మాణం

**రాజమహేంద్రవరం:** వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తెచ్చేందుకు ఆర్టీసీ రంగం సిద్ధం చేస్తోంది. రాజమహేంద్రవరం నగరానికి పలు ప్రాంతాల నుంచి ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు అవస రమైన ఛార్జింగ్ స్టేషన్ నిర్మిస్తోంది. రాష్ట్రవ్యా ప్తంగా 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు: కాలుష ్యానికి కళ్లెం వేయడమే లక్ష్యంగా ఏపీఎస్?ఆర్టీసీ ఇప్పటికే తిరుపతి, విశాఖలో ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కించింది. సెప్టెంబర్ నెలాఖరుకు రాష్ట్ర వ్యాప్తంగా 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అమరావతి, విజయవాడ, గుంటూరుతో పాటు గోదావరి పుష్కరాలు జరిగే జిల్లాలకు బస్సుల కేటాయింపులో ప్రాధాన్యత ఇచ్చింది. తొలిదశలో 50 ఈవీ బస్సులు: రాజమహేంద్రవరం, కాకినాడకు తొలిదశలో 50 ఎలక్ట్రిక్ బస్సుల చొప్పున అధికారులు కేటాయించారు. అవి డిపోలకు



చేరగానే ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చేలా ఛార్జింగ్ సౌకర్యాలపై దృష్టి సారించారు. రాజమహేంద్రవరంలో చార్జింగ్ స్టేషన్ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. సెప్టెంబర్ లోగా ఈవీ బస్సులు అందుబాటులోకి వస్తాయని అదికారులు చెప్తున్నారు. ప్రస్తుతం స్త్రీ శక్తి పథకం అమలుతో వివిధ రూట్లలో బస్సులు కిటకిటలాడుతున్నాయి. కొత్త బస్సులు రాగానే అన్ని రూట్లలో ఈవీ బస్సులకు రైట్ రైట్ చెప్పనున్నారు. "రాష్ట్రవ్యాప్తంగా కాలుష్య రహిత ప్రజా రవాణాను పెంపొందించడమే లక్ష్యంగా సెప్టెంబర్ నెలాఖరుకు 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చేందుకు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నాం. తిరుపతి, విశాఖపట్నంలలో ఇప్పటికే లభించిన ఆదరణతో అమరావతి, విజయవాడ, గుంటూరుతో పాటు రాబోయే గోదావరి పుష్కరాల జిల్లాలకు ఈ బస్సుల కేటాయింపులో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం. తొలిదశలో భాగంగా రాజమహేంద్రవరం, కాకినాడ డిపోలకు 50 చొప్పున ఈవీ బస్సులు కేటా యించాం. ఇందుకు అనుగుణంగానే రాజమ హేంద్రవరంలో అధునాతన ఛార్జింగ్ స్టేషన్ నిర్మాణం చేస్తున్నాం" - వై.ఎస్.ఎన్ మూర్తి, ఆర్టీసీ రీజినల్ మేనేజర్కాలుష్యర హితంగా గోదావరి పుష్కరాలు: రాష్ట్రంలో గోదావరి పుష్కరాలను కుంభమేళాను తలపించేలా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. అందులో భాగంగా వచ్చే ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ వినూత్న ఏర్పాట్లు చేస్తోంది. కుంభమేళా తరహాలో ఏర్పాట్లు: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ కుంభమేళాలో అనుసరించిన విధానాన్ని ఇక్కడ అమలు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా గోదావరి నదిలో అత్యాధునిక, విలాసవంతమైన 'ఫ్లోటింగ్ బోట్ల'ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఉన్నత స్థాయి అధికారులు, సినీ ప్రముఖులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, ఇతర రంగాల్లోని నిపుణులు, దేశ విదేశీ ప్రతినిధులు ఈ ఫ్లోటింగ్ బోట్లను వినియోగించుకునేలా సమగ్ర ప్రణాళిక రూపొందించారు. దీనివల్ల ఘాట్ల వద్ద రద్దీ తగ్గి సామాన్య భక్తులకు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా పుణ్యస్నానాలు ఆచరించే వెసులుబాటు ని అధికారులు భావిస్తున్నారు.

## ఏపీ ప్రభుత్వం-ఆస్ట్రేలియా మధ్య 4 కీలక ఒప్పందాలు

**అమరావతి, ఆగస్టు 2**ఏపీ ప్రభుత్వం, ఆస్ట్రేలియాలోని ప్రముఖ విద్యా, పరిశోధన, పారిశ్రామిక సంస్థల మధ్య క్లీన్ ఎనర్జీ, సమ్మిళిత విద్య, మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో నాలుగు వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఇటీవల మంత్రి లోకేశ్ జరిపిన ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా అక్కడి ప్రతినిధులను ఆహ్వానించి, రాష్ట్రంలో ఉన్న రాయితీలను వివరించిన ఫలితంగా ఈ చారిత్రాత్మక భాగస్వామ్యం సాధ్యమైంది. ఈ మేరకు ఇవాళ ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో మంత్రి లోకేశ్, ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో ఈ ఎంవోయూలపై ఇరుపక్షాల ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ ఒప్పందాల్లో భాగంగా విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్, ఐఐటీ తిరుపతి, సిడ్నీకి చెందిన యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ సంయుక్తంగా ఐఐటీ తిరుపతిలో 'సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు



చేయనున్నాయి. దీని ద్వారా ఏపీని సోలార్ పీవీ తయారీ, సోలార్ ప్యానెళ్ల రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ పరిశోధనలకు జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడమే కాకుండా, పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా యూఎన్?ఎస్?డబ్ల్యూ ప్రత్యేక విద్యా శిక్షణా కార్యక్రమాలను రూపొందిస్తుంది. మరోవైపు సమ్మిళిత విద్యను బలోపేతం చేసేందుకు యూఎన్?ఎస్?డబ్ల్యూ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఏపీ సమగ్ర శిక్ష కలిసి ఆటిజం, న్యూరోడైవర్స్ విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయుల సామర్థ్య పెంపునకు మరో ఒప్పందం చేసుకున్నాయి. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఆస్ట్రేలియాకు చెందిన రీబౌండ్ డింపుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఎంపిక చేసిన విద్యాసంస్థల్లో ఉచితంగా సాంకేతిక ఆధారిత వర్చువల్ కౌన్సెలింగ్ పైలట్ ప్రాజెక్టును అమలు చేయనున్నాయి. అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు, వృత్తి విద్యా సర్టిఫికేషన్ కోసం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆస్ట్రేలియాకు చెందిన డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్?ల మధ్య నాలుగో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందాలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబును ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో చంద్రబాబు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, పెట్టుబడులకు గల విస్తృత అవకాశాలను ఆస్ట్రేలియా బృందానికి వివరించారు. అనంతరం జూలియన్ హిల్?ను సీఎం శాలువాతో సత్కరించి, ఏపీ బ్రాండ్ అయిన అరకు కాఫీని, ప్రత్యేక జ్ఞాపికను బహూకరించారు.

## గాదె సాయికృష్ణ కేసులో వేగం పెంచిన సిట్.. మరో నిందితుడి కోసం ముమ్మర గాలింపు

**విజయవాడ, ఆగస్టు 2 :** గాదె సాయికృష్ణ కేసులో సిట్ అధికారులు వేగం పెంచారు. ఈ కేసులో పరారీలో ఉన్న నిందితుడు సురేశ్ ఆచూకీ తెలపాలంటూ ఆయా గుర్తులతో ఓ ప్రకటన విడుదల చేశారు. పేరు: గులివిందల సురేశ్ , తండ్రి పేరు: ఆదినారాయణ, చిరునామా: సత్యనారాయణపురం, విజయవాడ, వయస్సు: 40 సంవత్సరాలు, ఎత్తు: సుమారు 5 అడుగులు 8 అంగుళాలు అని ఈ ప్రకటనలో తెలిపారు. సాయికృష్ణ కేసు నమోదైనప్పటి నుంచి నిందితుడు ఉద్దేశపూర్వకంగా పరారీలో ఉంటూ పోలీసుల అరెస్టు నుంచి తప్పించుకుంటున్నారని సిట్ అధికారులు తెలిపారు. అతడిని అరెస్టు చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను మోహరించి విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. నిందితుడి ప్రస్తుత ఆచూకీ, సంచార ప్రాంతాలు లేదా అతడు తలదాచుకున్న ప్రదేశానికి సంబంధించి ఏదైనా విశ్వాసనీయ సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు తెలపాలని విజ్ఞప్తి చేశారు.




చిన్న సమాచారం కూడా నిందితుడిని అరెస్టు చేయడంలో కీలకంగా మారవచ్చని అభిప్రాయపడ్డారు. పరారీలో ఉన్న నిందితుడికి తెలిసి ఆశ్రయం కల్పించడం, దాచిపెట్టడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అలాంటి వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలు తమకు తెలిసిన సమాచారాన్ని సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసుల అత్యవసర సేవల నంబర్లు 100/112కు వెంటనే తెలపాలని సూచించారు. అతని సమాచారం అందించే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంటాయని సిట్ అధికారులు పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అన్ని రంగాల్లో అభివృద్ధి

**నెల్లూరు, ఆగస్టు 2 :** సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. (ఆదివారం) నెల్లూరు జిల్లాలోని జగదీశ్‌నగర్‌లో మహా రుద్రాభిషేకం, చండీ హోమం, లలితా సహస్రనామ పారాయ ణం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. మహా రుద్రాభిషేకం, చండీ హోమం, లలితా సహస్రనామ పారాయణంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. మహా యాగాన్ని వరుసగా 18వ సంవత్సరం నిర్వహించడం అభినందనీయమని మంత్రి తెలిపారు. 1108 మంది మహిళలు ఏకకాలం లో లలితా సహస్రనామ పారాయణం చేయడం అరుదైన ఆధ్యాత్మిక ఘట్టమని వెల్లడించారు. సంతానం, వ్యాపారాభివృద్ధి, కుటుంబ సౌఖ్యం, లోక కల్యాణం కోసం నిర్వహిస్తున్న ఈ యాగం సమాజంలో సానుకూల శక్తిని



పెంపొందిస్తుందని వివరించారు. భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం ప్రపంచానికి ఆదర్శమని ఉద్ఘాటించారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో ఆధ్యాత్మిక విలువలు, నైతికతను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. భక్తి ఉన్న చోట శాంతి ఉంటుందని తెలిపారు. ధర్మం ఉన్న చోట అభివృద్ధి ఉంటుందని వెల్లడించారు. ఈ రెండు కలిసినప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. రైతులు, వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పరమేశ్వరుడిని, అమ్మవారిని ప్రార్థిస్తున్నానని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## 'ఇంత అద్భుతాన్ని ఊహించలేదు - ఇక తిరుగుండదు'

**అమరావతి, ఆగస్టు 2** కొలువుల కలలకు రెక్కలొచ్చాయని యువకు లు, భావితరాల భవిష్యత్‌కు బోర్డింగ్ పాస్ దొరికినట్టేనని తల్లిదండ్రులు, డెవలప్‌మెంట్ హైవే నుంచి రన్‌వే ఎక్కిందని వ్యాపారులు, పంట ఉత్పత్తులు దేశవిదేశాలకు నేరుగా ఎగుమతి చేయొచ్చని కర్షకులు ఇలా ఒకరేంటి? భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి వచ్చిన అన్ని వర్గాల్లో కొత్త ఆశలు రెక్కలు తొడిగాయి. భోగాపురం ఇక వైభోగాపురమేననే విశ్వాసం అందరిలోనూ కనిపించింది. భోగా పురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవంతో ఉత్తరాంధ్ర వాసుల ఆశలు చిగురించాయి. భోగాపురం వైభోగం కళ్లారా చూడాల్సిందేనంటూ విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ జిల్లాల నుంచి తండోపతండాలుగా తరలివచ్చారు. సభా ప్రాంగణంలోకి రెండు లక్షల మంది వరకూ రాగా మరో లక్ష మందికి పైగా ప్రజలు బయట వాహనాల్లో, రోడ్లమీద, బస్సులపైన నిలుచుని కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించారు. ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ సహా సభలో ప్రసంగించిన నేతలంతా ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇచ్చిన భరోసాపై పూర్తి విశ్వాసంతో తిరిగి ఇళ్లకు వెళ్లారు. యువకులు, వారి తల్లిదం. భూములిచ్చిన రైతులైతే ఉ



బ్బితబ్బిబ్బయ్యారు. వారికి వీవీఐపీ గ్యాలరీలో ప్రత్యేక స్థానం కల్పించడం విశేషంగా నిలిచింది. నాడు అనుమానంగా భూములిచ్చామని, ఇంత అద్భుతాన్ని ఊహించలేదని రైతులు ఆశ్చర్యపోయారు. ఉత్తరాంధ్ర వెనుకబాటు ముద్రను చెరిపేసేలా విమానాశ్రయం నిర్మించారని ప్రజలు ప్రశంసించారు. గుంటూరు జిల్లాకు చెందిన ఓ రైతు భోగాపురం ఎయిర్‌పోర్ట్ చూసి ఇక ఈ ప్రాంతానికి తిరుగుండదని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడంలో కూటమి ప్రభుత్వం పాస్ అయిందని ప్రజాప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల ఆనందోత్సాహాల మధ్య భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవం ఉత్తరాంధ్ర చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోయింది. మంత్రులు, అధికారులతో టెలీకాన్ఫరెన్స్ : అయితే దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం విజయవంతంగా జరగడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ప్రారంభోత్సవం అత్యంత వైభోగంగా జరిగిందని చంద్రబాబు అన్నారు. గిరి బిడ్డలు థింసాతో పలికిన స్వాగతం నుంచి సభ వరకు ఆటంకం లేకుండా అన్నీ అద్భుతంగా నిర్వహించామన్నారు. సభను విజయవంతం చేయడంలో మంత్రులు, అధికారులు ఎంతో కృషి చేశారని సీఎం అభినందించారు. కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన మంత్రులు, అధికారులతో సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎయిర్?పోర్ట్? ప్రారంభోత్సవానికి ఉత్తరాంధ్ర ప్రజల నుంచి వచ్చిన స్పందన తాను ఎప్పటికీ మరిచిపోలేనని సీఎం అన్నారు. ఒక మంచి పని చేస్తే ప్రజా ఇబ్బందులు లేకుండా పని చేశారని అధికారులను అభినందించారు. "గతంలో విశాఖపట్నం విమానాశ్రయానికి వెళ్లడానికి 4 గంటల సమయం పట్టేది. కానీ ఇప్పుడు మాత్రమే. పెద్ద పెద్ద నగరాలు అభివృద్ధి చెందడానికి కారణం అంతర్జాతీయ విమానాశ్రయాలే. కాబట్టి ఈ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందనుకుంటున్నాం.

## విశాఖలో తొలి 'సెమీకండక్టర్ ప్యాకేజింగ్ యూనిట్'

**విశాఖపట్నం జిల్లా:** ఆంధ్రప్రదేశ్ సాంకేతిక రంగంలో మరో కీలక మైలు రాయి నమోదైంది. రాష్ట్రంలో తొలి సెమీకండక్టర్ ప్యాకేజింగ్ యూనిట్‌కు విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం తర్లువాడలో శనివారం భూమిపూజ జరిగింది. అడ్వాన్స్డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏఎస్ఐపీ) సంస్థ, దక్షిణ కొరియాకు చెందిన ఏపీఏసీటీ కో-లిమిటెడ్ భాగస్వామ్యంతో ఈ అత్యాధునిక యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ వేదికపై నుంచి ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. రూ.2,387 కోట్ల పెట్టుబడితో భారీ ప్రాజెక్టు : రూ.2,387 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మాణం చేపట్టనున్న ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,500 మందికిపైగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సెమీకండక్టర్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశవ్యాప్తంగా ప్రముఖ పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఈ ప్రాజెక్టు కీలక అడుగుగా ప్రభుత్వం భావిస్తోంది. ఈ సందర్భంగా



ఏఎస్ఐపీ ఎండీ, సీఈవో వెంకటసింహాద్రి మాట్లాడుతూ, భారత ప్రభుత్వ ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) ఆమోదం పొందిన దక్షిణ భారతదేశపు తొలి ఔట్‌సోర్స్డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్ (ఓఎస్ఏటీ) కేంద్రం ఇదేనని తెలిపారు. దక్షిణ కొరియాకు చెందిన ఏపీఏసీటీ కో-లిమిటెడ్‌తో సాంకేతిక భాగస్వామ్యం కుదుర్చుకున్నామని, కేంద్ర ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఈ యూనిట్ ద్వారా అత్యాధునిక చిప్ ప్యాకేజింగ్, టెస్టింగ్ సాంకేతికత దేశీయంగా అందుబాటులోకి రావడంతో పాటు దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. చిప్‌ల ప్యాకేజింగ్, టెస్టింగ్‌కు భారీ డిమాండ్ : ఏపీఏసీటీ కో-లిమిటెడ్ సీఈవో ఎస్‌డీ లీ మాట్లాడుతూ, సెమీకండక్టర్ రంగంలో భారత్, దక్షిణ కొరియా భాగస్వామ్యానికి ఇది కొత్త అధ్యాయమని పేర్కొన్నారు. కృత్రిమ మేధ (ఏఐ), డేటా సెంటర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, స్మార్ట్ పరికరాల వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో చిప్‌ల ప్యాకేజింగ్, టెస్టింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా భారీ డిమాండ్ ఏర్పడిందన్నారు. సెమీకండక్టర్ తయారీలో కొరియాకు ఉన్న అనుభవం, భారతదేశానికి ఉన్న ప్రతిభ, విశాలమైన మార్కెట్ కలిసి ప్రపంచ స్థాయి ఫలితాలను అందిస్తాయని అన్నారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్ సీఈఓ అమితేష్ సిన్హా మాట్లాడుతూ, అంతర్జాతీయ సాంకేతిక భాగస్వామ్యానికి ఈ ప్రాజెక్టు ఉత్తమ ఉదాహరణ అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ చొరవతో అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు వేగంగా అందుబాటులోకి రావడం వల్లే ఈ ప్రాజెక్టు సాధ్యమైందని తెలిపారు. సాంకేతిక రంగంలో ఉపాధి అవకాశాలు : ఏపీ ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ, రానున్న రెండు దశాబ్దాలు హార్డ్‌వేర్, సెమీకండక్టర్లు, చిప్ తయారీ రంగానివేనని పేర్కొన్నారు. విశాఖపట్నం ప్రపంచ స్థాయి డేటా సెంటర్ హబ్‌గా ఎదుగుతోందని, దీంతో సర్వర్ల తయారీ, మెమరీ చిప్‌లు, లాజిక్ చిప్‌లు, ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ రంగాల్లో మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర యువతకు అత్యాధునిక సాంకేతిక రంగంలో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, ఆంధ్రప్రదేశ్ దేశ సెమీకండక్టర్ మ్యాప్‌లో కీలక స్థానాన్ని దక్కించుకోనుందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## పొగాకు రైతులకు భారీ సహాయ ప్యాకేజీ ప్రకటించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**ఢిల్లీ, ఆగస్టు 2 :** పొగాకు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ సహాయ ప్యాకేజీ ప్రకటించాయని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్స్పష్టం చేశారు. ప్రతి రైతుకు రూ.50 వేల వడ్డీలేని రుణలను రెండేళ్లలో చెల్లిస్తున్నట్లు ప్రకటించారు. సుమారు 45 వేల మంది రైతులకు కేంద్ర రుణ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని పొగాకు రైతులకు రూ.250 కోట్ల కేంద్ర రుణ సాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు. కిలోకు రూ.10ల ఏపీ ప్రభుత్వ ప్రోత్సాహకం..లో, ఆఫ్ స్టైల్ రకాల పొగాకుకు కిలోకు రూ.10ల ఏపీ ప్రభుత్వ ప్రోత్సాహకం అందజేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.100 కోట్ల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. బ్రైట్ రకానికి - - రూ.230, మీడియం రకానికి - రూ.190, లో రకానికి - రూ.110, ఆఫ్ స్టైల్ రకానికి - రూ.130 కనీస కొనుగోలు ధరకు ఎగుమతిదారులు అంగీకారం తెలిపారని వెల్లడించారు. రైతుల ఖాతాల్లో నేరుగా రాష్ట్ర ప్రోత్సాహక నగదు జమ అవుతుందని తెలిపారు. రేపటి నుంచే ఈ సహాయ ప్యాకేజీ అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. గత ఏడాది రూ.146 కోట్లతో బ్లాక్ బర్లీ రకం పొగాకును కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసిందని వెల్లడించారు.

